# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 36 | సోమవారం 07, అక్టోబర్ 2025 | పేజీలు: 07 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com




## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

అక్టోబర్ 21 వరకు నామినేషన్ల స్వీకరణ

22వ తేదీన నామినేషన్ల పరిశీలన

నవంబర్ 14న కౌంటింగ్.. అదేరోజు ఫలితం ప్రకటన

షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల కమిషన్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేస్తున్నట్లు పేర్కొంది. బీహార్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ తదితర రాష్ట్రాల్లో పలు అసెంబ్లీ ఉప ఎన్నికలను నిర్వహించనున్నారు. ఈనెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్లకు ఈనెల 21 వరకు గడువు విధించనున్నట్లు సమాచారం. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలన చేయనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. బీహార్‌తో పాటే నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. నోటిఫికేషన్ విడుదల: అక్టోబర్ 13, నామినేషన్లకు తుది గడువు: అక్టోబర్ 21, నామినేషన్ల పరిశీలన: అక్టోబర్ 22, నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబర్ 24 పోలింగ్ తేదీ: నవంబర్ 11, ఓట్ల లెక్కింపు : నవంబర్ 14న ఉంటుంది.

# సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి ఊరట

## బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ తిరస్కరణ



హైకోర్టులో విచారణలో ఉండగా ఇక్కడకు ఎందుకు వచ్చారు

తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించిందన్న లాయర్

అక్కడ స్టే ఇవ్వడానికి నిరాకరిస్తే ఇక్కడకు వస్తారా? : సుప్రీంకోర్టు

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట దక్కింది. తెలంగాణ స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సవాల్ చేస్తూ వంగ గోపాల్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఈ సందర్భంగా హైకోర్టుకు వెళ్లి తేల్చుకోవాలని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం.. పిటిషనర్‌కు సూచించింది. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంలో గోపాల్ రెడ్డి పిటిషన్‌పై విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించిందన్న పిటిషనర్ తరపు లాయర్ వివరణ ఇచ్చారు. అనంతరం, ధర్మాసనం రిజర్వేషన్లపై హైకోర్టులో స్టే నిరాకరిస్తే ఇక్కడికి వస్తారా? అని ప్రశ్నించింది. ఈ క్రమంలో హైకోర్టుకే వెళ్లాలని ఆదేశించింది. దీంతో, పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్టు చెప్పడంతో తన పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు పిటిషనర్ తరపు న్యాయవాది అంగీకరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. అంతకుముందు.. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ..మిగతా 2లో



రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు,

## కటింగ్ మాస్టర్

కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే ఆయన పని

తలకిందులుగా తపస్సు చేసినా రేవంత్ మాటలు ప్రజలు నమ్మరు

సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు

02



## మోగిన బీహార్ ఎన్నికల నగారా

రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ

నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు

నవంబర్ 14న కౌంటింగ్.. అదే రోజు ఫలితాలు

90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు

ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు

షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

02



## భారీగా పెరిగిన బంగారం ధరలు


హైదరాబాద్‌లో తులం ధర రూ. 1,23,420

రూ.1,10,700 పలుకుతున్న 22 క్యారెట్ల పసిడి ధర

అంతర్జాతీయ మార్కెట్‌లో 4,000 డాలర్లకు చేరువ

పెరుగుదలకు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ సహా పలు కారణాలు

02




## వైద్యశాస్త్రంలో విశేష కృషి

ముగ్గురికి నోబెల్ బహుమతి

స్వీడన్ స్టాక్‌హోంలో నోబెల్ బృందం ప్రకటన

02

## జూబ్లీహిల్స్ అభ్యర్థిగా బీసీనే..

బీసీకి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ప్లాన్ ..

బైపోల్‌ను ప్రస్టేజ్‌గా తీసుకున్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్..

ఇప్పటికే అభ్యర్థిని ఫైనల్ చేసిన బీఆర్ఎస్

క్యాండిడేట్ ఎంపికలో కాంగ్రెస్, బీబీజేపీ కసరత్తు

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని పట్టుదలతో ప్రధాన పార్టీలు సన్నాహాలు రూపొందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్, విపక్ష బీజేపీలు ఈ ఎన్నికను ప్రస్టేజ్‌గా తీసుకుని.. కమిటీలు, సబ్ కమిటీలు, సర్వేలు, సమీక్షలతో బిజీగా మారిపోగా, బీఆర్ఎస్ మాత్రం ఇప్పటికే అభ్యర్థిని ప్రకటించి, జోరుగా ప్రచారం కూడా చేస్తోంది. అయితే, జూబ్లీహిల్స్ బైపోల్ అభ్యర్థిని ఎంపిక చేయడానికి నలుగురి ..మిగతా 2లో

# సుప్రీం తీర్పు హర్షణీయం


స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ జీవో

జీవోను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్

విచారణకు నిరాకరించి పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం

ముందు హైకోర్టునే తేల్చుకోవాలని పిటిషనర్‌కు సూచన

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో పెద్ద ఊరట లభించింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశంపై ఇప్పటికే తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతున్నందున, అక్కడే తేల్చుకోవాలని పిటిషనర్‌కు స్పష్టం ..మిగతా 2లో

# బిగ్‌ఫిక్స్ రాకుంటే 'బైబై'

సాఫ్ట్‌వేర్ కోడ్ జనరేషన్‌లో అప్‌గ్రేడ్ కానివారికి లేఆఫ్ ముప్పు

ఏఐ టూల్ కోడింగ్ నైపుణ్యం లేని ఉద్యోగులను తొలగిస్తున్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు

ఏటా ఏఐ ఆధారిత కొలువులు సాధిస్తున్న 3 లక్షల మంది.. వారిలోనూ స్కిల్స్ మెరుగుపరుచుకోని 1.20 లక్షల మందికి ఉద్వాసన

ఇంజినీరింగ్ కాలేజీలు అందిస్తున్న ఎమర్జింగ్ కోర్సుల్లో కానరాని సరికొత్త మార్పులు

ఏఐఎంఎల్, డేటా సైన్స్ వంటి కోర్సులు చేసిన వారికీ గగనంగానే ఉద్యోగాలు

నాస్కామ్–బీసీజీ అధ్యయనంలో వెల్లడి




**హైదరాబాద్, ప్రజాస్వరం :**

సంప్రదాయ కోడింగ్‌తో కొలువులు నెట్టుకొస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు టెక్నాలజీ రంగంలో తెరపైకి వచ్చిన 'బిగ్‌ఫిక్స్' సవాల్ విసురుతోంది. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత టూల్ కోడింగ్‌కు అనుగుణంగా నైపుణ్యాలకు పదును పెట్టుకోని వారి ఉద్యోగాలకు ఎసరు పెడుతోంది. ఇప్పటికే కొన్ని బహుళజాతి కంపెనీలు 'అప్‌డేట్' కాని ఉద్యోగులకు లేఆఫ్‌లు (ఉద్యోగాల నుంచి తొలగించడం) ప్రకటించగా ..మిగతా 2లో

## ఫాంహౌస్‌లో 'ట్రాప్ హౌస్ పార్టీ'


ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం-ఫాంహౌస్‌లో మైనర్ల డ్రగ్స్ పార్టీ

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో ఘటన

ఈ పార్టీలో పాల్గొన్న 65 మంది.. ఇందులో 22 మంది మైనర్లు

ఆరుగురిపై కేసు నమోదు.. 8 విదేశీ మద్యం బాటిళ్లు సీజ్

02



# 'సుప్రీం' తీర్పు హర్షణీయం

మొదటిపేజీ తరువాయి

చేసింది. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఢిల్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఈ తీర్పుపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే నిర్ణయానికి రాష్ట్ర శాసనసభ ఆమోదం ఉందని ఆయన గుర్తుచేశారు. కొందరు కావాలనే బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుకోవడానికి కోర్టులను ఆశ్రయిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడం హర్షణీయమని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేసి తీరుతామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# ఫాంహౌస్‌లో 'ట్రాప్ హౌస్ పార్టీ'

- **ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం- ఫాంహౌస్‌లో మైనర్ల డ్రగ్స్ పార్టీ**
- **రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో ఘటన**
- **ఈ పార్టీలో పాల్గొన్న 65 మంది.. ఇందులో 22 మంది మైనర్లు**
- **ఆరుగురిపై కేసు నమోదు.. 8 విదేశీ మద్యం బాటిళ్లు సీజ్**

మొయినాబాద్, ప్రజాస్వరం :

రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ మండలం పెద్ద మంగళారం గ్రామ సమీపంలోని చెర్రీ అండ్ ఓక్స్ ఫామ్ హౌస్ పార్టీ కేసులో వెలుగులోకి సంచలన విషయాలు వస్తున్నాయి. ఈ పార్టీలో మొత్తం 65 మంది పాల్గొన్నారు. వారిలో 59మంది స్టూడెంట్స్ ఉండగా అందర్నీ రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవలే కెనడా నుంచి హైదరాబాద్ వచ్చిన ఇషాన్.. పార్టీలకి అలవాటు పడి సెల్ఫ్ గా పార్టీలను కండక్ట్ చేయాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ట్రాప్ హౌస్ పేరుతో ఇన్‌స్టాగ్రామ్లో ఒక పేజ్ క్రియేట్ చేసి ఈ పార్టీ ఆర్గనైజ్ చేశాడు. అయితే, పార్టీలో పాల్గొన్న 59మంది విద్యార్థులో 22 మంది మైనర్లుగా గుర్తించారు. అందులో 5 అమ్మాయిలు ఉండగా, మరో 17 మంది అబ్బాయిలు ఉన్నారు. ఇక, అక్టోబర్ 4వ తేదీన ఫామ్ హౌస్ లో పార్టీని ఇషాన్ నిర్వహించాడు. సూపర్ వైజర్ ఠాకూర్ మనీష్, డీజే ప్లేయర్లు రమేష్, రోహిత్, ఫామ్ హౌస్ ఓనర్ శేషగిరి, ఆర్గనైజర్ ఇషాన్ తో పాటు మరో ఇద్దరు మైనర్లపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే, ఆదివారం ఉదయం 6 గంటలకు చెర్రీ అండ్ ఓక్స్ ఫామ్ హౌస్ పై ఎస్ఓ టీ పోలీసులు మెరుపు దాడి చేశారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులందరూ ఇంటర్మీడియట్ చదువుతున్న వారే.. ఇక, డ్రగ్ టెస్టులో ఇద్దరికి గంజాయి పాజిటివ్ గా వచ్చింది. అలాగే, 8 విదేశీ మద్యం బాటిళ్లను సైతం సీజ్ చేసేశారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో9 అమలుపై స్టే ఇవ్వాలని పిటిషన్‌లో గోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటుతున్నాయని పిటిషన్‌లో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఇతర రిజర్వేషన్లు అన్నీ కలిపి కూడా 50 శాతం రిజర్వేషన్ దాటవద్దని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని ప్రస్తావించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన సీలింగ్‌ను ఎత్తివేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్ 42 శాతంతో కలుపుకుంటే మొత్తం రిజర్వేషన్లు 67 శాతం అవుతున్నదని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే జీవో 9ను తక్షణమే రద్దుచేయాలని కోరారు. ఇది ముమ్మాటికీ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285కు విరుద్ధమని పిటిషన్‌లో తెలిపారు.

# జూబ్లీహిల్స్ అభ్యర్థిగా బీసీనే

మొదటిపేజీ తరువాయి

పేర్లను కాంగ్రెస్ ప్రతిపాదించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో నవీన్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డిల పేర్లను పీసీసీ కమిటీ ఇవాళ (అక్టోబర్ 6న) అధిష్టానం (ఏఐసీసీ)కి పంపనుంది. అయితే, నేడో, రేపో.. వీరిలో నుంచి పార్టీ అభ్యర్థిని ఏఐసీసీ అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. బీసీలకు రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ జీఓ ఇచ్చినందుకు జూబ్లీహిల్స్ టికెట్‌ను కూడా అదే సామాజిక వర్గానికి ఇవ్వాలని అధిష్టానాన్ని టీ కాంగ్రెస్ నేతలు కోరుతున్నట్లు సమాచారం. దీంతో గ్రేటర్ హైదరాబాద్‌లో బలమైన బీసీ సామాజిక వర్గం నుంచి ముగ్గురు పేర్ల తెరపైకి వచ్చింది. ఇక, వీరిలో నవీన్ యాదవ్ 2014 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోగా, అతడికి ఓటర్లతో మంచి పరిచయాలు ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నవీన్‌కే టికెట్ దక్కే ఛాన్స్ ఎక్కువగా ఉందని జోరుగా హస్తం పార్టీలో ప్రచారం జరుగుతుంది. మరోవైపు, అంజన్ కుమార్ యాదవ్ గతంలో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కూడా ఈ టికెట్ ఆశిస్తున్నారు. అయితే, రహమత్ నగర్ డివిజన్ నుంచి గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున కార్పొరేటర్‌గా ఎన్నికైన సీఎన్ రెడ్డి తాజాగా కాంగ్రెస్ గూటికి చేరారు. ఆ డివిజన్ జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోనే ఉండటంతో తనకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడు. ఈ నలుగురి పేర్లపై సీఎం రేవంత్ రెడ్డితో పలు దఫాలుగా ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చర్చించి.. ఆర్థిక, సామాజిక బలాబలాలను బేరీజు వేసిన తర్వాతే వీరి పేర్లను ప్రతిపాదించినట్లు తెలుస్తుంది. అయితే, ఈ నలుగురిలో ఎవరికి టికెట్ ఇచ్చినా మిగిలిన వారంతా ఐకమత్యంతో పని చేయాలని తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించినట్లు తెలుస్తుంది. ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను తప్పని సరిగా గెలిపించాలని ముగ్గురు మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, గడ్డం వివేక్‌లకు ఇప్పటికే పార్టీ సమన్వయ బాధ్యతలను అప్పగించారు. వీలైనంత త్వరగా అభ్యర్థిని ఫైనల్ చేసి, జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే, అభ్యర్థి ఖరారుతో సంబంధం లేకుండా ఇప్పటికే హస్తం నేతలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలుస్తున్నారని సమాచారం. మరోవైపు, ఎలాగైనా సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు బీఆర్ఎస్ ఇప్పటికే ఎలక్షన్ క్యాంపెయిన్ స్టార్ట్ చేసింది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించి.. జోరుగా ప్రచారం చేస్తోంది. సానుభూతి అస్త్రాన్ని జోడించి.. జూబ్లీహిల్స్ ప్రజలు మాగంటి కుటుంబానికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ నేతలు తెలియజేస్తున్నారు. మరోవైపు, తెలంగాణ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలున్న కమలం పార్టీ సైతం.. ఉప ఎన్నికకు సై అంటుంది. బీజేపీకి బ్రాండ్‌గా భావించే అర్బన్ ఏరియా కావడం, యువత అధికంగా ఉండటంతో.. ఉప ఎన్నికలో గెలుస్తామన్న ధీమా వ్యక్తం చేస్తుంది. అయితే, బీజేపీలోనూ అభ్యర్థి ఎంపిక కోసం త్రిమెన్ కమిటీ ఏర్పాటు చేయగా.. అక్టోబర్ 5న తేదీన హైదరాబాద్ లో బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్ నిర్వహించింది. ఇక, బీజేపీ నుంచి రేసులో దీపక్ రెడ్డి, కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ పేర్లను పరిశీలిస్తున్నారు. వీరిలో ఎవరి పేరునను ఫైనల్ చేస్తారన్నది మాత్రం ఇంకా తేలాల్సి ఉంది. అయితే, కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించి, బీఆర్ఎస్ బీజేపీ పార్టీలకు చెక్ పెట్టాలని హస్తం నేతలు ప్లాన్ చేస్తున్నారు.

# బిగ్‌ఫిక్స్ రాకుంటే 'బైబై'

మొదటిపేజీ తరవాయి

మరికొన్ని సంస్థలు అదే బాటలో పయనిస్తున్నాయి. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీలు (నాస్కామ్) ఇటీవల బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ)తో కలిసి ఏఐపై చేపట్టిన అధ్యయనంలో ఈ ఆశ్చర్యకర అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా ఏటా ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్న దాదాపు 12 లక్షల మంది విద్యార్థుల్లో 68 శాతం మంది ఎమర్జింగ్ కోర్సులు చేస్తుండగా వారిలో 5 లక్షల మందే ఉద్యోగాలు పొందుతున్నారు. అలా కొలువులు సాధించిన వారిలోనూ ఏఐ ఆధారిత ఉద్యోగాలు చేస్తున్నది 3 లక్షల మందే. వాళ్లలోనూ సామర్థ్యాలను మెరుగుపరుచుకోనందుకు దాదాపు 1.20 లక్షల మంది ఏడాది తిరగకుండానే లేఆఫ్ లేఖలు అందుకుంటున్నారు. మిగతా వాళ్లలో 20 శాతం మందే సుమారు రూ. 40 లక్షల వార్షిక వేతనం అందుకుంటున్నారు.

**ఏమిటీ 'బిగ్‌ఫిక్స్'?**

విలువైన డేటాతో నిక్షిప్తమయ్యే లేదా బిడ్ డేటా సెంటర్లకు అనుసంధానమయ్యే కంప్యూటర్లు, సర్వర్లు, ల్యాప్‌టాప్‌ల వంటి పరికరాలను ఆటోమేటిక్‌గా మేనేజ్ చేయడాన్నే బిగ్‌ఫిక్స్ అంటారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ కంపెనీలు సెక్యూరిటీ కోసం సరికొత్త కోడింగ్, మాడ్యూల్స్‌ను అనుసరిస్తున్నాయి. సాధారణ కోడింగ్ నుంచి ఏఐ టూల్ కోడింగ్‌కు అప్‌డేట్ అయితే తప్ప బిగ్‌ఫిక్స్ తేలికగా అర్థం చేసుకోవడం సాధ్యం కాదు. ఈ రూట్‌లో వెళ్లలేని సీనియర్ టెకీలు ఇప్పుడు లేఆఫ్‌లకు గురవుతున్నారు. బిగ్ డేటా కేంద్రాలపై ఆధారపడే బహుళజాతి సంస్థలు సరైన శిక్షణ ఇవ్వకపోవడం కూడా ఇందుకు సమస్యగా మారుతోంది. సమీకృత ఏఐ ఆటోమేషన్‌లో సర్వర్ల స్థితి, సెక్యూరిటీ లాగ్స్, రిసోర్స్ యూజ్‌లను ట్రాక్ చేయడానికి మారుతున్న కోడింగ్ కీలకంగా నిలుస్తోందని నిపుణులు చెబుతున్నారు. ఏఐ కోడ్ జనరేషన్‌పై ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయితే తప్ప ఉద్యోగంలో అభివృద్ధి కనిపించదని అంటున్నారు.

**కోడింగ్ కొత్తగా..**

ఏఐ రంగంలో ఎప్పటికప్పుడు గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గతంలో లాగా ఒకే మోడల్ కాకుండా మల్టీ ఏజెంట్స్ కొలాబరేషన్‌తో ఏఐ పనిచేస్తోంది. మారుతున్న ఈ మోడల్స్‌ను ఏఐ ఏజెంట్ సిస్టమ్‌గా పిలుస్తున్నారు. ఉదాహరణకు మెటా కోడ్ ఏజెంట్‌పై 2024 నుంచి అనేక పరిశోధనలు చేశారు. ఇప్పుడిది ఇంటెలిజెన్స్ డేటా సెంటర్‌లో కోడ్ రాసే స్థాయికి ఎదిగింది. ఈ కోడ్‌ను ప్రాక్టికల్‌గా పరీక్షించడం, తప్పులు సరిచేయడం చేస్తుంది. 'ఆటోడెవ్' ఫ్రేమ్‌వర్క్ కొన్ని మోడల్స్‌తో కలిసి కొత్త సాఫ్ట్‌వర్ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తోంది. ఐఐటీ మద్రాస్, యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్, యూరోపియన్ ఏఐ అలయన్స్ కొత్తగా ఎథికల్ ఏఐ కోడ్ జనరేషన్, ట్రాన్స్‌ఫరెన్స్ ఏఐ రైటింగ్ కోడ్, ఏఐ జనరేటెడ్ అకౌంటబులిటీ ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొచ్చాయి. దీంతో వాటి మూలాలు, పనిచేసే విధానం, వాటికి మెరుగైన ప్రోగ్రామింగ్ ఇవ్వడంలో మెళకువలు ఉన్న ఏఐ నిపుణులు మాత్రమే ఈ వేగాన్ని అందుకొనే పరిస్థితి ఉందని నిపుణులు చెబుతున్నారు.

**ఎమర్జింగ్ కోర్సుల్లో కొత్తదనం ఏదీ?**

కొన్ని కాలేజీలు ఇంకా దశాబ్దకాలం నాటికి సీ, సీ ప్లస్ కోడింగ్‌తోనే ఎమర్జింగ్ కోర్సులు మొదలు పెడతున్నాయి. ఐఐటీలు, ఎన్ఐటీలు కొన్ని ఆధునిక కోడ్‌ను అనుసరిస్తున్నాయి. ఏఐ మోడల్స్ స్వయంగా అల్గోరిథంను అనుసరిస్తున్నాయి. ఉదాహరణకు ఇంటర్నెట్‌లో ఏదైనా సెర్చ్ చేస్తే దానికి సంబంధించిన సమాచారం ఆటోమేటిక్‌గా వస్తోంది. 600కుపైగా ప్రోగ్రాములతో రూపొందించిన కోడ్ టీ5 ప్లస్, స్టార్ కోడ్ 2 వంటి జనరేటివ్ మోడల్స్ ఇప్పటికీ ఐఐటీలకే పరిమితం అవుతున్నాయి. వివిధ రాష్ట్రాల్లోని ఇంజనీరింగ్ కాలేజీల్లో బోధిస్తున్న ఎమర్జింగ్ కోర్సుల్లో ఈ తరహా మోడల్స్ ఉండటంలేదు. దీంతో ఏఐఎంఎల్, డేటా సైన్స్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు సైతం టెక్నాలజీ రౌండ్, కోడింగ్ రౌండ్‌లలో ప్రతిభ చూపలేకపోతున్నారు. ఫలితంగా ఫ్రెషర్స్ ఏఐ కోర్సుల ద్వారా ఆశించిన ఉద్యోగాలు పొందలేని స్థితి నెలకొంది.

# రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు, కటింగ్ మాస్టర్

- **కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే ఆయన పని**
- **తలకిందులుగా తపస్సు చేసినా రేవంత్ మాటలు ప్రజలు నమ్మరు**
- **సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు**

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్.. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరంకి నీళ్లు ఎలా తీసుకువెళ్తున్నాడు? అని ప్రశ్నించారు. కేసీఆర్ చెమటోడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళ్తున్నారా? అని మండిపడ్డారు. తలకిందులుగా తపస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ఇక ప్రజలు నమ్మరు అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు హరీష్ రావు సవాల్ విసిరారు. వడ్లకో నీతి, గోధుమలకో నీతా అని అడిగే దమ్ముందా? బీజేపీ ఎంపీలకు అని అడిగారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని.. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు, పూరా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చు. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుంది. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుంది. రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ నడుస్తుంది. పోలీసులు మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్కులో రాసుకుంటాం. మా ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతాం. కేసీఆర్ వచ్చాకే మార్కెట్ కమిటీల్లో బీసీలకు అవకాశం ఇచ్చాం' అని హరీష్‌రావు చెప్పారు. 'సంగారెడ్డి జిల్లాలో లక్షా 20 ఎకరాల సాగు కోసం సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు తెచ్చాడు కేసీఆర్. త్వరలో సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అని జనాలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రామిసరి నోట్, బాండ్ పేపర్లకు విలువ లేకుండా చేసింది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక కొత్త పింఛన్లు ఇవ్వలేదు కానీ 2 లక్షల పింఛన్లు తీసేశారు. రెండు నెలల పించన్ ఎగ్గొట్టారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి గ్రామంలో పంచాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు అడగటానికి వస్తే హామీలపై నిలదీయండి. కల్యాణ లక్ష్మీ పథకంలో 8 లక్షల తులాల బంగారం కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. రేవంత్ ఎన్నికల ముందు రజిని కాంత్ తర్వాత గజిని కాంత్ లా అయ్యాడు. ఫ్యూచర్ సిటీలో రోడ్లు, మూసి సుందరికరణ కోసం నిధులు ఉంటాయి. ప్రజలకు ఇచ్చే పథకాల కోసం మాత్రం నిధులు ఉండవు. కేసీఆర్ 33 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే రేవంత్ 19 వేల కోట్ల రూపాయలే రుణమాఫీ చేశారు. రైతులకు యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ, చేతగాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ గెలవడం పక్కా' అని హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

# భారీగా పెరిగిన బంగారం ధరలు

- **హైదరాబాద్‌లో తులం ధర రూ. 1,23,420**
- **రూ.1,10,700 పలుకుతున్న 22 క్యారెట్ల పసిడి ధర**
- **అంతర్జాతీయ మార్కెట్‌లో 4,000 డాలర్లకు చేరువ**
- **పెరుగుదలకు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ సహా పలు కారణాలు**

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,23,420కి చేరింది. 22 క్యారెట్ల పసిడి ధర రూ. 1,10,700గా ఉంది. వెండి ధర కూడా రోజురోజుకూ పెరుగుదల బాటలో పయనిస్తోంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ. 1.54 లక్షలకు చేరింది. బంగారం ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యులు కొనుగోలు చేయడానికి వెనుకడుగు వేస్తున్నారు. పసిడి ఆభరణాల విక్రయాలు ఈ మధ్యకాలంలో తగ్గాయని వ్యాపారులు చెబుతున్నారు. బంగారం ధరలు పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయి. అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్, డొనాల్డ్ ట్రంప్ అధిక టారిఫ్ విధింపు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులు, కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు వంటి అంశాలు పసిడి డిమాండ్‌కు ప్రధాన కారణాలుగా మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర ఔన్సు 3,935 డాలర్లుగా నమోదైంది. పసిడి ధర పెరుగుదలకు ప్రధానంగా అమెరికా షట్‌డౌన్ కారణమని బులియన్ మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన డేటా ఏదీ అందుబాటులో లేకుండా పోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన మానిటరీ పాలసీ నిర్ణయాలకు ఈ డేటానే కీలకంగా పరిగణిస్తుంది. ఈ అనిశ్చితి ఎంత కాలం కొనసాగుతుందో స్పష్టత లేకపోవడమే బంగారం ధర పెరుగుదలకు ప్రధాన కారణమని నిపుణులు భావిస్తున్నారు.

# వైద్యశాస్త్రంలో విశేష కృషి

- **ముగ్గురికి నోబెల్ బహుమతి**
- **స్వీడన్ స్టాక్‌హోంలో నోబెల్ బృందం ప్రకటన**

న్యూఢిల్లీ, ప్రజాస్వరం :

వైద్యశాస్త్రంలో విశేష కృషి చేసినందుకుగాను మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకగుచీలకు ఈ ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం 2025 వరించింది. రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన పరిశోధనలకు గుర్తింపుగా ఈ ముగ్గురికీ అవార్డు దక్కింది. స్వీడన్‌లోని స్టాక్‌హోంలో నోబెల్ బృందం ఈ ప్రకటన చేసింది. మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్ అమెరికాకు చెందినవారు కాగా సకగుచీ జపాన్‌కు చెందిన పరిశోధకుడు. వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగనుంది. శరీరంలో శక్తిమంతమైన రోగనిరోధక వ్యవస్థకు నియంత్రణ తప్పనిసరి. లేకపోతే.. సొంత అవయవాలపై దాడి చేసే అవకాశం ఉంది. దీన్ని నిరోధించే 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'కు సంబంధించిన ఆవిష్కరణలకుగానూ ఈ ముగ్గురికి నోబెల్ లభించింది. రోగనిరోధక కణాలు సొంత శరీరంపై దాడి చేయకుండా అడ్డుకునే 'రెగ్యులేటరీ టీ సెల్స్'ను వీరు గుర్తించారు. రోగనిరోధక వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, అందరికీ ఆటోఇమ్యూన్ వ్యాధులు ఎందుకు రావో అర్థం చేసుకునేందుకు వారి ఆవిష్కరణలు దోహదపడతాయని నోబెల్ కమిటీ ఛైర్మన్ ఓలె కాంపే తెలిపారు.

# మోగిన బీహార్ ఎన్నికల నగారా

న్యూఢిల్లీ, ప్రజాస్వరం :

బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిరచారు. బిహార్‌లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే ప్రక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్ల జాబితాలో సవరణలకు ఇంకా అవకాశం ఉందని కూడా సీఈసీ తెలిపింది. నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా.. ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చని సూచించింది. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఈసారి ఎన్నికల ప్రక్రియ మరింత సులభతరం చేస్తున్నామని సీఈసీ వెల్లడిరచింది. బిహార్ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందని సీఈసీ స్పష్టం చేసింది. బీహార్ మొదటి విడత ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 10న వస్తుంది. నామినేషన్ల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 17. నామినేషన్ ఉపసంహరణ గడువు అక్టోబర్ 20తో ముగుస్తుంది. నవంబర్ 6 తేదీన మొదటి విడత ఎన్నికలు జరుగుతాయి. ఇక, రెండో విడత ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 13న విడుదల చేస్తారు. నామినేషన్ల దరఖాస్తుకు అక్టోబర్ 20 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 23 వరకూ అవకాశం ఉంటుంది. తుది దశ ఎన్నికల పోలింగ్ నవంబర్11న జరుగుతుంది. నవంబర్14న కౌంటింగ్ చేపట్టి అదేరోజు ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరే ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎలాంటి ఫిర్యాదుకైనా 1950 నెంబర్‌కు ఫోన్ చేసే అవకాశం ఉంటుందని, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. బిహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 సంస్కరణలు తీసుకొస్తున్నామని కూడా చెప్పింది. ఈ సంస్కరణలను భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా అమలుచేస్తామంది. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 14 లక్షల మంది కొత్త ఓటర్లని సీఈసీ చెప్పింది. ఇక నుంచి ఇవీఓలపై అభ్యర్థుల కలర్ ఫొటోలు ఉంటాయని ఎన్నికల సంఘం తెలిపింది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహాకూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.



# రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం



• కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, అక్టోబర్ 6 (ప్రజా స్వరం) :**

ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు సమన్వయం గా పని చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కకు సంబందించి , రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకకు ఎన్నికల విధులు, బాధ్యత లు, నియమ నిబంధన ల పైన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బాధ్యత,రిటర్నింగ్ అధికారిదేనని, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి సమకూర్చడం మొదలగు ప్రతి అంశాలను క్షుణ్ణం గా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల ప్రక్రియ కీలకమైనదని అన్నారు. అదనపు కలెక్టర్ నామినేషన్లపై రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచనలు చేశారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డిఆర్ డిఎ శ్రీనివాస్ , జిల్లా పంచాయతి అధికారి జయసుధ ,డిఆర్ ఓ మంగీలాల్ , ఆర్ డి ఓ వాసు చంద్ర, ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, ఎన్నికల నిర్వహణ కై వివిధ అంశాలకు కేటాయించిన ఆర్వోలు, ఏఆర్వోలు, ఎంపీడీవోలు మండల స్పెషల్ ఆఫీసర్లు, మండలస్థాయి మాస్టర్ ట్రైనర్‌లు పాల్గొన్నారు.



## మీనాక్షి నటరాజన్‌ని కలిసిన క్యాతం మధు కృష్ణ

**శామీర్‌పేట, అక్టోబర్ 5 (ప్రజాస్వరం) :**

ఏఐసిసి తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సోమవారం మేడ్చెల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ యువనాయకుడు క్యాతం మధు క్రిష్ణ కలిసి మూడుచింతలపల్లి మండలం లోని అనేక సంవత్సరాలుగా పెండింగ్ లోవున్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని ముఖ్య మంత్రి తో సహా అందరు మంత్రులను కలిసి ఎన్ని సార్లు విన్నవించుకున్న సమస్యలు అలాగే ఉన్నాయని, మా సమస్యలను ఒకసారి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లమని కోరడం జరిగింది. అలాగే మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించే విధంగా సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన మీనాక్షి నటరాజన్ కచ్చితంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మీ మున్సిపాలిటి సమస్యలను పరిష్కరిస్తామని అని హామీ ఇచ్చారనీ ఆయన పేర్కొన్నారు.



## ఆపదలో అండగా అఖిల రాజ్ ఫౌండేషన్

**దౌల్తాబాద్, అక్టోబర్ 6( ప్రజాస్వరం) :**

సమాజంలో ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, మానవతా విలువలను నిలబెడుతున్న అఖిల రాజ్ ఫౌండేషన్ మరొకసారి తన సేవా మనసును చాటుకుంది. ఫౌండేషన్ మండల అధ్యక్షుడు శేఖర్ ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండలంలోని మహ్మద్ షాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన కావేటి రాములు కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ "సమాజంలో సహాయం అవసరమైన ప్రతి కుటుంబం పక్కన నిలవడం మా ఫౌండేషన్ ధ్యేయం. ఆర్థికంగా వెనుకబడిన వారు,విద్యాపరంగా ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు సహాయం అందించేందుకు అఖిల రాజ్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.బాధిత కుటుంబ సభ్యులు ఫౌండేషన్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

## సీపీ అనురాధకు కృతజ్ఞతలు తెలిపిన రాకేష్ కుటుంబం




**దౌల్తాబాద్, అక్టోబర్ 6 ( ప్రజా స్వరం) :**

మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన జోడు రాకేష్ కుమారుడు జోడు మనోహర్ ప్రమాదంలో కుడిచేయి కోల్పోయాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీస్ కమిషనర్ డా.బి.అనురాధ ఐపీఎస్ మానవతా దృక్పథంతో స్పందించి సంబంధిత వైద్యులతో మాట్లాడి అవసరమైన ఖర్చులు భరించి ఆర్టిఫిషియల్ చేయి అమర్చేలా సహాయం చేశారు. రాకేష్ కుటుంబ సభ్యులు కమిషనర్ కలసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.పోలీస్ కమిషనర్ డా.బి.అనురాధ మానవతా స్ఫూర్తి, సేవా మనసు స్థానికంగా విశేషంగా చర్చనీయాంశమైంది.



## ప్రభుత్వ పాఠశాలకు డెస్క్ బల్లాను బహూకరించిన మల్లె నాగిరెడ్డి

**మిర్యాలగూడ / మాడుగులపల్లి అక్టోబర్ 06 (ప్రజా స్వరం) :**

ప్రభుత్వ పాఠశాలకు డెస్క్ బెంచ్ లను బహూకరణ మాడుగులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామంలో ఉన్నటువంటి ఎం పి యు పి ఎస్ ప్రభుత్వ పాఠశాలలో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బందు పడుతున్నటువంటి విషయం తెలుసుకొని గ్రామానికి చెందినటువంటి మల్లె నాగిరెడ్డి, వల్లాల సైదులు, లోడింగ్ లక్ష్మయ్య, డెస్క్ బెంచెలను బహూకరించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆగామోత్కూర్ కాంప్లెక్స్ హెచ్ఎం వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించినటువంటి గుర్రప్పగూడెం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన జరుగుతుందని పిల్లల తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని ఇచ్చారు కార్పొరేట్ స్కూళ్లలో లక్షలు దండుకోవడం తప్ప విద్యార్థులకు సరైనటువంటి క్రమశిక్షణ సరైనటువంటి విద్యా బోధన ఉండటం లేదని ఈ సందర్భంగా వారు సూచించారు. అనంతరం కాంప్లెక్స్ హెచ్ఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్నటువంటి విద్యార్థులే గురుకులంలో సీట్లు గాని ప్రభుత్వ ఉద్యోగాలు కానీ సంపాదిస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు తెలుసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి గ్రామంలో ఇలాంటి వాళ్లు ముందుకు వచ్చి పాఠశాలలకు విరాళాలు ప్రకటించడం వలన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల వసతులు సదుపాయాలు కల్పించడం వలన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని సూచించారు. అనంతరం బెంచీలు బహుకరించిన వారిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోయలపాడు ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయురాలు సిఆర్పి వెంకన్న, గ్రామ కార్యదర్శి వనాకర్, అంగన్వాడి టీచర్, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట సొసైటీ డైరెక్టర్ జిలకర విష్ణు ఇకలేరు

**శామీర్ పేట అక్టోబర్ 5(ప్రజాస్వరం) :**



ముడుచింతల పల్లి మున్సిపల్ పరిధిలోకి నారాయణపూర్ గ్రామానికి చెందిన జిలకర విష్ణు శామీర్ పేట సొసైటీ డైరెక్టర్ విధులు నిర్వహిస్తూ సోమవారం ఆయన ఆకస్మిక మరణం చెందరు. జిలకర విష్ణు మరణం నారాయణపూర్ గ్రామమే కాకుండ ఉమ్మడి శామీర్ పేట మండల ప్రజలకు సుపరిచితుడు, ఆయన మరణ పట్ల శామీర్ పేట సొసైటీ చైర్మెన్,జిల్లా డిసియంస్ వైస్ చైర్మెన్ రామిడి మధుకర్ రెడ్డి సొసైటీ సంఘం సభ్యులు ,చుట్టు ముట్టు ఉన్న స్నేహితులు తీవ్ర దిగ్భంతి వ్యక్తం చేశారు. ఆయన నాలుగు సంతానం అని గ్రామస్తులు తెలిపారు. ఆయన కుటుంబానికి సొసైటీ అన్ని వేళల్లో సాకారాల ఉంటాయని చైర్మెన్ రామిడి మధుకర్ రెడ్డి తెలిపారు.



## అలియాబాద్ మున్సిపల్ నూతన
# అధ్యక్షుడుగా తుంకి రమేష్

**శామీర్ పేట అక్టోబర్ 16(ప్రజాస్వరం):**

ఆలియాబాద్ మున్సిపల్ నూతన అధ్యక్షుడిగా తుంకి రమేష్ నియామకయ్యారు. శామీర్ పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా తుంకి రమేష్ ను నియమిస్తూ డిసిసి అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి నియామక పత్రం అందజేశాడు. అలియాబాద్ మున్సిపాలిటీకి సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి సోమవారం జిల్లా కార్యాలయంలో నూతనంగా నియమించబడ్డ అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షులుగా తుంకి రమేష్ లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, ఏ బ్లాక్ అధ్యక్షులు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ భీమిడీ జైపాల్ రెడ్డి, నేమూరి విష్ణు గౌడ్ ఏఎంసి డైరెక్టర్ తుంకి భిక్షపతి, సీనియర్ నాయకులు ముద్దం సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ఎళ్ల మల్లేష్, బండి రాంరెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడూరి నర్మద, భూమి రెడ్డి, నవీన్ రెడ్డి, బండి శ్రీకర్ రెడ్డి, మునికొండ నవీన్, నాటకారి వెంకటయ్య, వల్లపు మహేష్, తుంకి స్వామి, కుడుముల వెంకటేష్, వజ్జల బన్నీ పాల్గొన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**దౌల్తాబాద్, ప్రజా స్వరం :**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశాలు ఉన్నాయని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం టీమ్ లీడర్ ఆశ రామారావు అన్నారు. సోమవారం రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో ఓటు హక్కు వినియోగం, పచ్చదనం పరిసరాల పరిశుభ్రత, ట్రాఫిక్ నియమాలు, డ్రగ్స్, సైబర్ నేరాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పై పాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవి కుమార్ ఆదేశాల మేరకు రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో ఓటు హక్కు వినియోగం, పచ్చదనం పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్ నియంత్రణ, వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకునే జాగ్రత్తలు, ప్లాస్టిక్ నిషేధం, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని వీటితోపాటు ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాల పైన ఆటపాటలతో ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించడమైనది. వర్షాలతో గ్రామాలలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని ప్రజలందరూ ఎవరికి వారు స్వచ్ఛందంగా పారిశుద్ధ్యం పరిశుభ్రత కోసం సహకరించాలన్నారు. స్థానిక ఎన్నికలలో ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

# మూడు విడతలుగా ఎన్నికలు




- **జిల్లాలోని 20 మండలాల్లోని 594 గ్రామ పంచాయతీలకు..**
- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, అక్టోబర్ 6(ప్రజా స్వరం) :**

వికారాబాద్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ఎన్ ఐ సి హాలు నందు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిపిఓలతో కలిసి జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి మరియు గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని పేర్కొన్నారు. గ్రామ పంచాయితి ఎన్నికలను మూడు విడతలుగా జిల్లాలోని 20 మండలాల్లోని 594 గ్రామపంచాయితీలకు 5058 వార్డులలోని పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అదే విధంగా 20 జడ్పిటిసి, 227 యంపిటిసి స్థానాల ఎన్నికలను రెండు విడతలలో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. గ్రామపంచాయితి ఎన్నికలను రెండవ విడతలో కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్ పేట్, దుద్యాల, వికారాబాద్, ధరూర్, మోమిన్ పేట, నవాబ్ పేట్, బంట్వారం, మార్పల్లి, కోట్ పల్లి 11 మండలాల్లోని 288 గ్రామపంచాయితిలలో 2490 వార్డులలో, మూడవ విడతలో పరిగి, పూడూర్, కుల్క చెర్ల, చౌడాపూర్, దోమ, తాండూర్, బషీరాబాద్, యాలాల్, పెద్దేముల్, 9 మండలాల్లోని 306 గ్రామ పంచాయితిలలోని 2568 వార్డులలో ఎన్నికలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జడ్పిటిసి, యంపిటిసి ఎన్నికలను రెండు విడతలలో 594 గ్రామపంచాయితీలలోని ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకున్నామని,జిల్లా లో మొత్తం ఓటర్లు 6,98 ,472 మంది, పురుషులు 3,43,668, మహిళలు 3,54,788, ఇతరులు 16,మొత్తం పోలింగ్ స్టేషన్ లు 1289,పోలింగ్ లొకేషన్లు 614, మొదటి విడత లో 11 మండలాలు 115 ,రెండవ విడత లో 09మండలాలు 112, మొత్తం 227 ఏం పి టి సి, జడ్ పి టి సి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు 4, రిసిప్షన్ సెంటర్లు 4, స్ట్రాంగ్ రూమ్స్ 3, కౌంటింగ్ సెంటర్స్ 3 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందుకొరకు 12 జిల్లా నోడల్ అధికారులు, 105 మంది జోనల్ స్థాయి అధికారులు, 45 ఫ్లయింగ్ స్క్వార్డ్ టీం లు, 59 సిట్టింగ్ స్క్వాడ్స్ టీంలు, 20 యంసిసి బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టి మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, డిపిఓ జయసుధ తదితరులు పాల్గొన్నారు.



## మల్లె పరిమళంతో పులకరించిన
# దౌల్తాబాద్ నేల



**దౌల్తాబాద్, అక్టోబర్ 6 (ప్రజాస్వరం):**

మండల కేంద్రమైన దౌల్తాబాద్ ఆవరణలో ఈ ఉదయం మల్లెపూలు రాలడంతో ప్రకృతి తన సొగసును ఆవిష్కరించింది. తెల్లవారుజామున చల్లని గాలిలో తేలిన మల్లె పరిమళం చుట్టూ వ్యాపించి, ఆవరణ మొత్తాన్ని సుగంధ సౌందర్యంతో నింపేసింది. నేలమీద మల్లెపూలు పరచిన దృశ్యం పూలతెరగా మారి, చూసిన ప్రతి ఒక్కరి మనసును పరవశింపజేసింది. మల్లె పూలు తెలుగు సంస్కృతిలో పవిత్రత, శుభం, అందం సూచికలు. దేవతార్చనలోనూ, పెండ్లి వేడుకలలోనూ, పండుగలలోనూ మల్లెకు ప్రత్యేక స్థానం ఉంది. మల్లెపూల సువాసన మనసుకు ప్రశాంతతనిచ్చి, వాతావరణాన్ని ఆధ్యాత్మికంగా మార్చుతుంది. మల్లెను "పూల రాణి" అని కీర్తించేంతటి ప్రాధాన్యం అందుకే దక్కింది. దౌల్తాబాద్ ప్రజలు ఈ దృశ్యాన్ని చూసి సంతోషంతో మురిసిపోయారు. "మల్లెలు రాలలేదు, మల్లెలు నవ్వాయి.. నేలపై పడి నేలమ్మ గుండెను తాకాయి" అంటూ పెద్దలు కవితా పంక్తుల్లా వ్యాఖ్యానించారు. కొంతమంది యువతులు మల్లెపూలను ఏరుకుంటూ జడలో వేసుకుంటూ ఆ మల్లె పరిమళాన్ని తమ జీవితంలో భాగం చేసుకున్నారు. ప్రకృతి సొబగు, భక్తి సుగంధం, సంస్కృతి సోయగం —— ఈ మూడు ఒక్కసారిగా కనువిందు చేసిన ఆ క్షణం దౌల్తాబాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.



# పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

- **మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు**

**దౌల్తాబాద్, అక్టోబర్ 6 (ప్రజాస్వరం):**

జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించినట్లు మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని తిరుమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేకతలను ప్రారంభించడం జరిగింది అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ, దౌల్తాబాద్ మండలంలో మొత్తం 06 ఉన్నత పాఠశాలలు, 02 రెసిడెన్షియల్ పాఠశాలలు, ఒక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఒక ఆదర్శ పాఠశాలలో ఈ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ తరగతులు ప్రారంభించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు తప్పనిసరిగా హాజరై, పాఠ్యాంశాలను సమగ్రంగా బోధించాలని ఆయన సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఇప్పటినుంచే సక్రమమైన ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపే బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో పేదరిక నిర్మూలనకు విద్యే ప్రధాన ఆయుధమని, విద్యా విస్తరణతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే మహిళలు టీవీలు, సెల్ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచి, చదువుపై దృష్టి కేంద్రీకరించేలా చూడాలని సూచించారు. విద్యార్థులు ఒక నిర్దిష్ట ప్రణాళికతో కృషి చేస్తే తప్పక ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిఆర్పిలు ఉప్పరపల్లి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# మద్దెల స్వామి తండ్రి మరణం పట్ల సంతాపం



**దౌల్తాబాద్, అక్టోబర్ 6 (ప్రజాస్వరం) :**

కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మద్దెల స్వామి తండ్రి ఇటీవల మరణించిన విషయం తెలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు,పలువురు జర్నలిస్టులు ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా స్వామి కుటుంబానికి ధైర్యం చెబుతూ, మృతుని ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది వేణుగోపాల్,దార సత్యనారాయణ,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజిరెడ్డి,గౌరవ అధ్యక్షుడు బ్యాగరి శంభులింగం,కోశాధికారి యాదగిరి,ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, సీనియర్ జర్నలిస్ట్ దుర్గారెడ్డి,కాంగ్రెస్ నాయకులు అబ్బాగౌని రాజాగౌడ్,ఆది బాలకృష్ణ,డాకోల్ల ఆంజనేయులు గౌడ్, గొల్ల ఎల్లయ్య,కుమ్మరి శ్రీనివాస్,పోష మైన రాజు,తలారి మహేష్ తదితరులు న్నారు.

# శ్రీ శ్రీ కళావేదిక రంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**వికారాబాద్,అక్టోబర్ 6(ప్రజా స్వరం):**

శ్రీ శ్రీ కళావేదిక తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. తెలుగు భాష తెలుగు సంస్కృతి తెలుగు వైభవం తెలుగు సాహిత్యం తెలుగు కళలు 11 వేల మంది సభ్యులతో 9 దేశాలలో విస్తరించిన నిరంతరం సాహితీ కార్యక్రమాలతో ప్రపంచంలోనే అతిపెద్ద సాహితీ సంస్థగా గుర్తింపు ఉంది.సాహిత్య చరిత్రలోనే ప్రభంజనం సృష్టిస్తున్న ఐఎస్ ఓ గుర్తింపు పొందిన మొట్టమొదటి సాహితి సంస్థ 36 ప్రపంచ రికార్డులు సాధించిన ఏకైక సాహితీ సంస్థ శ్రీశ్రీ కళావేదిక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కళా రత్న శ్రీ కత్తిమండ ప్రతాప్ , శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి .ఈశ్వరి భూషణం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కన్వీనర్ గా గట్టు మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గడ్డం లింగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవులపల్లి రమేష్, జిల్లా కార్యదర్శి ఈడిగి సంజయ్య గౌడ్ , జిల్లా గౌరవ సలహాదారులు డాక్టర్ బి వి దుర్గాప్రసాద్, జిల్లా కార్యదర్శి బండారి భాగ్యమ్మ, కల్చరల్ విన్ కోఆర్డినేటర్ మద్దెల శశికళ, కల్చరల్ వింగ్ కార్యదర్శి మద్దెల



సత్యనారాయణ ,కల్చరల్ వింగ్ కార్యదర్శి కర్ల శ్రీనివాస్ లను ఎన్నుకోవడం జరిగింది.

# ఎమ్మెల్యే పేరు చెప్పు! అక్రమ నిర్మాణం చేపట్టు!!

- జోన్-2లోని 13వ వార్డులో జోరుగా అక్రమ నిర్మాణం!
- కార్పొరేటర్ మాటలకు విలువీయని వైనం!
- అక్రమ నిర్మాణానికి తెలుగు తమ్ముని సహకారం!



**విశాఖపట్నం, అక్టోబర్ 6( ప్రజాస్వరం):**


కంచే చేను మేసిన చందాన, సాక్షాత్తూ ఓ ప్రజాప్రతినిధే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవద్దని చెప్పినట్లు అధికార పార్టీకి (తెదేపా) చెందిన కార్యకర్తే వార్డు సచివాలయ కార్యదర్శిని నమ్మించి, ఒప్పించి, దగ్గరుండి అక్రమ నిర్మా ణాన్ని కొనసాగిస్తున్నట్లు దారపాలెం వాసులు ఆరోపిస్తున్నారు. మరిన్ని వివరాల్లోకి వెళ్తే... జీవీఎంసీ (మహా విశాఖ నగరపాలక సంస్థ) ఓ భవన నిర్మాత బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టాడు. అయితే నగర ప్రణాళికా విభాగం అనుమతించిన ప్రణాళికకు విరుద్ధంగా అదనపు అంతస్తును నిర్మించాడు. దీనిని నిలుపుదల చేయమని నోటీసు ఇవ్వడానికి వెళ్లిన వార్డు సచివాలయ కార్యదర్శిని (సచివాలయ సంఖ్య12) ఓ తెలుగు తమ్ముడు అడ్డుకొని ఎమ్మెల్యే చెప్పారని, ఈ నిర్మాణాన్ని అడ్డుకోవద్దని, అడ్డుకుంటే పరిణామాలు మరోవిధంగా వుంటుందని, హెచ్చరించాడు. అయితే ఇటీవలే పార్టీ ఫిరాయించిన ఈ వార్డు కార్పొరేటర్ మాత్రం 'ఎమ్మెల్యే అలా చెప్పి వుండరని, మీ విధులు మీరు నిర్వర్తిం చండంటూ తెలిపినా సదరు ప్రణాళికా కార్య దర్శి నోటీసు ఇవ్వకుండా వెనుదిరిగారు. దీంతో,ఈ అక్రమ నిర్మాణం జోరుగా సాగుతోంది. ఈ అక్రమ నిర్మాణం విషయాన్నిజోన్2కి చెందిన సహాయ ప్రణాళికాధికారి శాస్త్రిని ప్రశ్నించగా, తన దృష్టికి ఈ విషయం రాలేదని, తాను నిర్మాణాన్ని పరిశీలించి నిబంధనలు ప్రకారం తగు చర్యతు తీసుకుంటానని తెలిపారు.

# అక్రమ నిర్మాణం చేపట్టిన మాజీ సైనికోద్యోగి!

- నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తు!
- తొమ్మిదో వార్డులో అక్రమ నిర్మాణం!
- చోద్యం చూస్తున్న నగర ప్రణాళికా విభాగం!
- నిర్మాణాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటా : ఏసీపీ శాస్త్రి

**దారపాలెం, అక్టోబర్ 6 (ప్రజాస్వరం):**

సైనికోద్యోగి అంటే క్రమశిక్షణ, అంకితభావం, ధైర్యానికి ప్రతీక, మనం సైనికులం కాకపోయినా వారిలో వున్న క్రమశిక్షణ, అంకితభావం మనకు కలిగితే బావుణ్ణు అని అనుకుంటాం! అయితే ఆ సైనికోద్యోగే 'మాజీ' అయి, నేటి సమాజంలోని వ్యక్తుల మనస్తత్వంతోరాజ్ అయితేపరిస్థితి ఏమిటి? అదేమిటో, మహా విశాఖ నగరపాలక సంస్థకి చెందిన జోన్2లో, తొమ్మిదివార్డు (విశాలక్షినగర్)లో ఓ మాజీ సైనికోద్యోగి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని పరిశీలిస్తే, 'ఔరా!' అనిపించక మానదు. వివరాల్లోకి వెళ్తే... జోన్2కి చెందిన విశాలాక్షినగర్లోని సచివాలయం సంఖ్య 89 పరిధిలో ఓ మాజీ సైనికోద్యోగి ఇంటి నిర్మాణం చేపట్టారు. అయితే నగర ప్రణాళికా విభాగం అనుమతించిన నిర్మాణానికి విరుద్ధంగా అదనపు అంతస్తును నిర్మించారు. సచివాలయ ప్రణాళికా కార్యదర్శే ఈ అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్నట్లు సమాచారం! దీంతో అక్రమ నిర్మాణం వైపు నగర ప్రణాళికా విభాగం దృష్టి సారించ లేదు. ఓ మాజీ సైనికోద్యోగే ఇలా అక్రమ నిర్మాణం చేపడితే ఎలా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై సహాయ నగర ప్రణాళికాధికారి శాస్త్రిని ' ప్రజాస్వరం 'ని ప్రశ్నించగా, తాను న్యాయస్థాన వాజ్యాలతో బిజీగా వున్నానని; పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటానని సమాధాన మిచ్చారు. ఆయనకు తీరుబడి ఎప్పుడవు పరిశీలిస్తారో, ఎప్పుడు చర్యలు తీసుకుంటారోనని తుందో, ఎప్పుడు ఈ అక్రమ నిర్మాణాన్ని విశాలాక్షినగర్ వాసులు ఎదురుచూస్తున్నారు..





# వలిగొండ పట్టణంలో ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం

- ఎంపీడీవో జలంధర్ రెడ్డి

**వలిగొండ,అక్టోబర్ 6(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ఎన్నికల అధికారులకు ప్రెసీడింగ్స్ ఆఫీసర్స్ (PO's) రిటైర్నింగ్ ఆఫీసర్స్(RO's) రైతు వేదిక లో శిక్షణ కార్యక్రమం. రైతు వేదిక ప్రాంగణంలో శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో జలంధర్ రెడ్డి సహాయ ఎన్నికల అధికారి అదనపు జిల్లా ఎన్నికల అధికారి శోభారాణి ఎం. మాధవి జెడ్పిటిసి రిటైర్నింగ్ అధికారి మరియు ట్రైనర్ ఏ. శ్రీనివాస్ కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు ఎన్నికల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రచార కరపత్రాలపై నియంత్రణలు
# ఖచ్చితంగా పాటించాలి

- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్.

**వనపర్తి,అక్టోబర్ 6 (ప్రజాస్వరం):**

వనపర్తి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రచార కరపత్రాలు,పోస్టర్ల ముద్రణలో ఎన్నికల కమిషన్ విధించిన నియమాలు తూచ తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ఖీమ్యా నాయక్ స్పష్టంగా హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలో ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించి, ఎన్నికల నియమావళిపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రచార సామగ్రిలో కులం, మతానికి సంబంధించిన అంశాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రస్తావించరాదని, అలాగే వ్యక్తిగత విమర్శలు లేకుండా చూసుకోవాలని సూచించారు. కరపత్రాలు ముద్రించే ముందు పబ్లిషర్ నుంచి ఫారంఎ డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని, ముద్రించిన నాలుగు కరపత్రాలతో పాటు ఫారం ఎ,బి లను కలిపి సంబంధిత మండల కార్యాలయానికి లేదా కలెక్టరేట్ కు సమర్పించాలని తెలిపారు. కరపత్రం లేదా పోస్టర్లపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా స్పష్టంగా ఉండాలని, ఎన్ని పేజీలు ముద్రించారో,అందుకు ఎంత రుసుం వసూలు చేశారో వివరాలు ఫారంబిలో పేర్కొనాలని ఆదేశించారు. ఎవరైనా యజమానులు నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం అనివార్యం అవుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్,జిల్లాలోని పలువురు ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాల్గొన్నారు.





# బండారి లక్ష్మారెడ్డి దృష్టి: కుషాయిగూడ వరదనీటి పైప్‌లైన్ నిర్మాణం ప్రారంభం

**కుషాయిగూడ,అక్టోబర్ 6(ప్రజాస్వరం):**

కుషాయిగూడ పరిధిలోని కుమ్మరి బస్తీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో 12.5 లక్షల వ్యయంతో వరదనీటి పైప్‌లైన్ నిర్మాణం సోమవారం ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కుటుంబాలు మహిళలు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పనగట్ల చక్రపాణి గౌడ్, యాదయ్య, చల్లవెంకటేష్, నల్లచెరువుల జనార్ధన్,కిషోర్,సాయికిరణ్, నరసింహులు ,నందు,పిట్ల రాజు, సాయినాథ్,చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, సారా అనిల్ ముదిరాజ్,మొగిలి రాఘవరెడ్డి,జై కృష్ణ,శ్రీశైలం,దాసరి కనకయ్య,సంపత్,శేఖర్ నాయక్, వెంకటేష్,సాయిబాబ,ప్రసాద్ రెడ్డి, బాలాజీ తదితరులు,స్థానికులు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, చర్లపల్లి కాలనీల సభ్యులు పాల్గొన్నారు



# అమృత మంజరి అంకురం 2 "తన ప్రేమగల చేతుల నైపుణ్యం" పుస్తక ఆవిష్కరణ

- అమృత మంజరి - అంకురం 2 "తన ప్రేమగల చేతుల నైపుణ్యం" పుస్తక ఆవిష్కరణ

**ఖమ్మం,అక్టోబర్ 5 (ప్రజాస్వరం):**

అఖిల ప్రపంచ స్తుతి ధ్యాన నిలయం మనుజ్యోతి ఆశ్రమ ఆధ్వర్యంలో శ్రీమన్నారాయణ శ్రీలహరికృష్ణ దివ్య సముఖమున ఒకే దేవుడు , ఒకే దేశము ! అనే చైతన్యం తో రూపొందించిన అమృత మంజరి అంకురం 2 "తన ప్రేమగల చేతుల నైపుణ్యం" పుస్తకమును సత్యసాయి సేవా సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ దమ్మల పాటి సుధాకర రావు , అచలగురు గీతా మందిర్ ఖమ్మం జిల్లా ప్రసిడెంట్ అచలానంద అహ్మద్ అబ్బాస్ , ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు స్టేట్ సెక్రటరీ శ్రీ లతీఫ్ షేక్ , రిటైర్డ్ అసిస్టెంట్ ఇరిగేషన్ ఇంజనీర్ శ్రీ నిత్య నిర్మలానంద డా"శ్రీ సెలువోజు చంద్రమౌళి రాజయోగి , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ట్రాఫిక్ పోలీస్ ఖమ్మం బెల్లం సత్యనారాయణ , సత్యసాయి సేవా సమితి ఖమ్మం జిల్లా కన్వీనియర్ ఆలస్యం నరసింహారావు మరియు ఇతర సాహితీ వేత్తలు పాల్గొని ఆవిష్కరించడం జరిగింది . రాయప్రోలు సుబ్రమణ్య శర్మ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రంథం యొక్క ముఖ్య ఉద్దేశం జాతి , కుల , మత, వర్ణ అనే విభేదాలు లేకుండా మానవ మనగడ (అందరూ) అంతా ఏకమై సృష్టిని కాకుండా సృష్టికర్తను పూజించాలి . మతము మార్చుకొనుట కాదు , మనస్సు మార్చుకొనుటయే ముఖ్యము అని అన్నారు.ఈ కార్యక్రమంలో మనుజ్యోతి ఆశ్రమ ఖమ్మం భక్త బృందం అయినటువంటి ఏం. శ్రీనివాస్,ఎం నాగేశ్వరావు,జి రామకృష్ణ,కే శ్రీనివాస్,కే అర్జున్,కే హర్షిత్,పి వెంకట్ తదితరులు పాల్గొన్నారు .







# పట్నం అవినాష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**షాబాద్,అక్టోబర్ 06 (ప్రజాస్వరం):**

షాబాద్ మండలంలోని కుర్వగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీటిసి పట్నం అవినాష్ రెడ్డి సమక్షంలో కుర్వగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ యాదవ్,రాందాస్ యాదవ్,నర్సింలు యాదవ్, శివరాజ్ యాదవ్,శివకుమార్ ముదిరాజ్,రాంచంద్రయ్య, సదానందం, శివకృష్ణ,మహేందర్, కృష్ణ,శంకరయ్య, రాములు, రాజకుమార్ స్వామి,రామస్వామి, రమేష్,నరేష్ కుమార్,నవీన్, శంకర్,నర్సింలు,మాధవలు, శివ,చంద్రయ్య తోపాటు మరి కొంతమంది గులాబీ గూటికి చేరారు. అవినాష్ రెడ్డి వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి గులాబీ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఎన్నికలు ఏవైనా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమని చెప్పారు. స్థానిక సంస్థలలో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ రావు,మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్. వెంకటయ్య,పార్టీ నాయకులు శ్రీనివాస్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.







# పెద్ద వేడు తండాకు రోడ్డు మార్గం కలిపిస్తాం

- ఎలుగంటి మధు సుధన్ రెడ్డి

**షాబాద్,అక్టోబర్ 06(ప్రజాస్వరం):**

షాబాద్ మండలంలోని పెద్ద వేడు తండాకు రోడ్డు మార్గం లేనందున,తండ వాసులందరూ కలిసి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి కి వినతి పత్రంఅందజేశారు.గ్రామస్తుల విన్నపం మేరకు శంషాబాద్ రోడ్డు నుండి తండాకు రోడ్డు మార్గం ఏర్పాటు చేసినందుకు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ని పెద్ద వేడు తండాకు రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చిన సందర్భంగా గ్రామస్తులు అందరూ అతనికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు గౌడ్, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి, కాజమీయ పటేల్, శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి ,బండ్ల గూడ మాజీ సర్పంచ్ యాదయ్య గౌడ్, ప్రేమ్‌గౌడ్ , మాజీ ఎంపీటీసీ సభ్యులకు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్,వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, రమేష్,కిషోర్ నాయక్, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి ,ప్రశాంత్, సాయి, రమేష్ ,ఆ ఆంజనేయులువిఠల్, నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, యాదయ్య, కృష్ణ, నవీన్, గోపాల్ ,వెంకటయ్య పెదవేడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సుప్రీం కోర్టులో సీజేఐపై షూ విసిరేందుకు ప్రయత్నించిన న్యాయవాది

- అడ్డుకుని బయటకు లాక్కెళ్లిన సహచర న్యాయవాదులు, భద్రతా సిబ్బంది
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఇలాంటి ఘటనలు తనను భయపెట్టలేవన్న జస్టిస్ గవాయ్

**నేషనల్ బ్యూరో అక్టోబర్ 06(ప్రజాస్వరం)**

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో ఈరోజు సంచలన ఘటన చోటుచేసుకుంది. భారత ప్రధాన న్యాయమూర్తిపై ఓ న్యాయవాది దాడికి యత్నించాడు. ఓ కేసు విచారణ జరుగుతుండగా సీజేఐ జస్టిస్ గవాయ్ పైకి తన షూ విసిరేందుకు ప్రయత్నించాడు. నిందితుడి ప్రయత్నాన్ని సహచర నాకయవాదులు అడ్డుకున్నారు. అతడిని కోర్టు హాల్ బయటకు లాక్కెళ్లారు. అనంతరం నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాక్షాత్తూ అత్యున్నత న్యాయస్థానంలోనే జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. ప్రధాన న్యాయమూర్తి ఓ కేసు విచారిస్తుండగా ఓ న్యాయవాది దయాస్ వద్దకు వెళ్లి తన షూ తీసి జస్టిస్ గవాయ్ పైకి విసిరేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది ఆ న్యాయవాదిని అడ్డుకున్నారు. ఇతర న్యాయవాదులతో కలిసి అతడిని బయటకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో సనాతన ధర్మాన్ని సీజేఐ అవమానించాడని సదరు న్యాయవాది నినాదాలు చేశాడు. ఇలాంటి వాటికి తాను భయపడనని పేర్కొన్న సీజేఐ జస్టిస్ గవాయ్... తర్వాత యథావిధిగా విచారణను కొనసాగించారు.



## మాజీ ఎంపీ నామ ఆశీర్వాదాలు, పరామర్శలు

**ఖమ్మం,అక్టోబర్ 6 (ప్రజాస్వరం):**

బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఖమ్మం నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించారు. అలాగే కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ఖమ్మం పట్టణం, టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో రిటైర్డ్ టీచర్ నాగబత్తిన భాస్కర్ కుమారుడు వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త, మార్కెట్ దిగుమతి శాఖ సీనియర్ సభ్యులు గొడవర్తి రామారావు ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. ఈ సందర్భంగా సోమవారం వీడియోస్ కాలనీలోని వారి కుమారుడు స్వగృహం కు వెళ్లి రామారావు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుమారులు గొడవర్తి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు కుటుంబ



సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. తర్వాత ప్రముఖ ఛాతి వైద్యనిపుణులు డాక్టర్ కిషోర్ బాబు తండ్రి సాతంబేడు ముని రామయ్య ఇటీవల మృతి చెందగా నెహ్రూనగర్ లోని వారి స్వగృహానికి నామ వెళ్లి రామయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, కిషోర్ బాబు కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమాల్లో నామతో పాటు కనకమేడల సత్యనారాయణ, బాణాల వెంకటేశ్వర్లు, గోడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాదరావు, చావా రాము, చిగురు ప్రభాకర్, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, పగడాల రవి తదితరులు పాల్గొన్నారు.



## చీఫ్ జస్టిస్‌ను కలిసిన వనపర్తి న్యాయవాదులు

**వనపర్తి,అక్టోబర్ 6 (ప్రజాస్వరం):**

వనపర్తి జిల్లా కోర్టు శంకుస్థాపన కార్యక్రమాన్ని పర్చువల్ విధానంలో ఆదివారం ప్రారంభించిన రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అప్రేష్ కుమార్ సింగ్‌ను వనపర్తి బార్ అసోసియేషన్ న్యాయవాదులు సోమవారం హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించారు . బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, సీనియర్ న్యాయవాదులు గోపాల్ రెడ్డి, కె. తిరుపతయ్య, ఎండి. నిరంజన్ బాబా, నాచానల్లి రాజు, రామన్నగారి వెంకటేశ్వర రెడ్డి, నరేందర్ బాబు, ఎం.ఏ. కలీం, తరుణ్, మల్లేశ్ యాదవ్, సాయి కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, "రాష్ట్ర న్యాయ వ్యవస్థను నూతన దిశగా తీసుకెళ్లే లక్ష్యంతో చీఫ్ జస్టిస్ తీసుకుంటున్న చొరవలు అభినందనీయమైనవి, జిల్లాల్లో న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా వనపర్తికి కోర్టు భవన నిర్మాణం శంకుస్థాపన జరగడం హర్షణీయమైన పరిణామం.ఇది న్యాయప్రవాహాన్ని వేగవంతం చేస్తుంది" అని పేర్కొన్నారు.

## పెద్దమందడిలో బీజేపీ అభ్యర్థులను గెలిపించి ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకుంటాం

- ప్రత్యేక బిజెపి పరిశీలకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి.

**వనపర్తి,అక్టోబర్ 6 (ప్రజాస్వరం):**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పెద్ద మందడి మండలంలో జెడ్పీటీసీని, ఎంపీటీసీలను గెలిపించి బిజెపి జెండా ఎగరవేస్తామని భారతీయ జనతా పార్టీ ప్రత్యేక పరిశీలకులు, మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి అన్నారు. సోమవారంపెద్దమందడి మండలంలోని మోజర్ల, పామిరెడ్డిపల్లి ఎంపీటీసీ స్థానాల అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య నేతృత్వంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకుడు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి ప్రత్యేక పరిశీలకులుగా హాజరై పార్టీ నేతలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు ఖచ్చితంగా కైవసం చేసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, బి ఆర్ఎస్ పట్ల నిర్లిప్తత నెలకొన్న నేపథ్యంలో బీజేపీకి మద్దతు పెరుగుతోందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎన్నికల కన్వీనర్ బచ్చు రాము, స్థానిక కన్వీనర్ తిరుపతయ్యతో పాటు పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.



## కేజీహెచ్ లో విద్యార్థినులను పరామర్శించిన హోం మంత్రి అనిత

**విశాఖపట్నం,అక్టోబర్ 06(ప్రజాస్వరం):**



పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం ఏకలవ్య బాలికల గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురై కేజీహెచ్లో చికిత్స పొందుతున్న విద్యార్థినులను హోంమంత్రి అనిత పరామర్శించారు. బాధితులతో ఆమె మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో హోం మంత్రి అనిత మాట్లాడారు. బాధిత విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారని, వైద్య నిపుణులతో ఓ కమిటీ వేశామని తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు.పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఇద్దరు గిరిజనులు డిప్యూటీ సీఎంలు అయ్యారని, కనీసం ఒక్కసారైనా ఆశ్రమ పాఠశాలలను సందర్శించారా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో మంత్రులమంతా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పరిశీలిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. జగన్ హయాంలో కల్తీ మద్యంతో ఎంతోమంది ప్రాణాలను తీశారని అన్నారు. వైసీపీ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యంతో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. ప్రజల ఆరోగ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్ మోహన్ రెడ్డికి లేదని మంత్రి అనిత ధ్వజమెత్తారు.





## మీర్పేట్ డివిజన్‌లో అభివృద్ధి పథంలో మరో ముందడుగు

**కాప్రా,అక్టోబర్ 6(ప్రజాస్వరం):**

ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా మున్సిపల్ పరిధిలోని మీర్పేట్ హెచ్.బీ. కాలనీ డివిజన్‌లో రూ.52 లక్షల అంచనా వ్యయంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. డైమండ్ హిల్స్, వెంకటేశ్వరనగర్, తిరుమలనగర్, నరసింహనగర్ ప్రాంతాల్లో పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప,వర్క్ ఇన్స్పెక్టర్ చారి,నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే,ఉల్లెం బాలరాజు,మల్లారెడ్డి,ఇక్బాల్, అరిపుద్దీన్,వీరభద్రరావు,మల్లేష్ గౌడ్,బోదాసు రవి,వెంకట్, మురళి,నరసింహ గౌడ్,కృష్ణ, చంద్రశేఖర్, రామకృష్ణ,చక్రవర్తి, దాసు,కిరణ్,శేఖర్ గౌడ్, శివ, దండెం నరేందర్,నిసార్ అహ్మద్ గోరి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## కీసరలో బోనాల ఏర్పాట్లపై మున్సిపల్ సమీక్షా సమావేశం

**కీసర,అక్టోబర్ 6(ప్రజాస్వరం):**

దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కీసర గ్రామంలో అక్టోబర్ 12న జరగనున్న బోనాల పండుగను పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ ఎన. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. తొమ్మిది గ్రామదేవతల ఆలయాల వద్ద సానిటేషన్, విద్యుత్ లైట్లు, తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు వంటి ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. బోనాల పండుగ ఎటువంటి అంతరాయం లేకుండా అంగరంగ వైభవంగా జరగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ సమావేశంలో అన్ని పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.







## నవ వధువులకు బంగారు తాళిబొట్లు అందజేసిన డాక్టర్ కందుల

**విశాఖపట్నం,అక్టోబర్ 6(ప్రజాస్వరం):**

సేవే అతని ఊపిరి,సాటివారికి సహాయం చేయడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు. సేవే దైవంగా భావి స్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ తన పరిధి మేరకు సహాయం చేస్తూ ఉంటారు. కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గా, ఒక ప్రజా ప్రతినిధిగా ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్న వ్యక్తి విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వ కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు. గత నాలుగు దశాబ్దాలుగా ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తూ వస్తున్నారు.ఒక మంచి పని చేయడానికి ఆయన ఎప్పుడూ కూడా వెనకడుగు వేయరు.32 వ వార్డు అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహకారంతో వార్డును మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్తున్నారు. తానుచేపడుతున్న సేవాకార్యక్రమంలోభాగంగా ఇద్దరు నవ వధువులకు బంగారు తాళిబొట్లు, పట్టు బట్టలు, పసుపు కుంకుమ అందజేశారు. 32వ వార్డుకు చెందిన పెళ్లి కుమార్తె కరుణకు , అలాగే 38వ వార్డుకు చెందిన పెళ్లి కుమార్తె స్వాతికి బంగారు తాళిబొట్లు, పట్టు బట్టలు, పసుపు కుంకుమ అందజేశారు. ఈ కార్యక్రమంలో పెళ్లి కుమార్తె కరుణ తల్లి దండ్రులు సోంబాబు, అప్పల నరసమ్మ, పెళ్లి కుమార్తె స్వాతి తల్లిదండ్రులు శశికాంత్, లక్ష్మి,అలాగే స్థానిక నాయకులు సిపిఐ బుజ్జి,శ్రీదేవి,జానకి కోదండమ్మ,అప్పారావు,అశోక్, నాగేంద్ర, శాలివాహన తదితరులు పాల్గొన్నారు.

## విదసం ఐక్య వేదిక. ఏపి స్టేట్ కౌన్సిల్..

- డీఎస్సీ లో మెరిట్ ర్యాకర్లను రిజర్వేషన్లో లెక్కించడం రాజ్యాంగ విరుద్ధం..
- రోస్టర్ అమలులో సుప్రీంకోర్టు తీర్పు లను పరిగలోకి తీసుకోవాలి విదసం డిమాండ్...

**మధురవాడ,అక్టోబర్ 6(ప్రజాస్వరం):**

మెఘా డీఎస్సీ నియామకాల్లో మెరిట్ సాధించిన ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులను రిజర్వేషన్ కేటగిరీకి దించి రిజర్వేషన్ సీట్లలో కోత విధించడం రాజ్యాంగ విరుద్ధం.. అని మెరిట్ సాధించిన వారిని ఓపెన్ కేటగిరీ లోనే లెక్కించాలని విదసం (విస్తృత దళిత సంఘాల)ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండు చేసారు.. డీఎస్సీ లో మెరిట్ సాధించిన వారిని రిజర్వేషన్ లో పెట్టడం వల్ల రిజర్వేషన్ పోస్టులు తగ్గిపోయి ర్యాంకులు పొందిన వందల సంఖ్య లో ఎస్సీ ఎస్టీ బీసీ లు అర్హత కోల్పోయారని ఈ తప్పిదాలు సరిదిద్ది న్యాయం చేయాలని విదసం ఆధ్వర్యంలో ఈ రోజు విద్యాశాఖ రీజనల్ డైరెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు.. ఈ సందర్భంగా వెంకట రావు మాట్లాడుతూ డీఎస్సీ నోటిఫికేషన్ లో రిజర్వేషన్ అమలుకోసం 2023 జీవో 77 రూల్స్ ప్రకారం నియామకం ఉంటుందని చెప్పిన ప్రభుత్వం ఆ జీవో లో పొందుపరచిన 2 వక్లాజు విస్మరించిదన్నారు .. ఎస్సీ ఎస్టీ బీసీ ews వారు ఎవరైనా కటా ఫ్ మార్కులు దాటి మెరిట్ సాధిస్తే వారిని రిజర్వేషన్ కోటాలో లెక్కించ కూడదు అని స్పష్టంగా ఉన్నప్పటికీ మెరిట్ ర్యాంకులు పొందిన అనేక మంది ఎస్సీ ఎస్టీ బీసీ లను రిజర్వేషన్ లో లెక్కించి సుప్రీం కోర్టు తీర్పు లను సైతం ఉల్లంఘించారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ఈ తప్పిదాలను సరిదిద్ది మెరిట్ వారిని ఓపెన్ కేటగిరిలో ఉంచి వర్టికల్ రిజర్వేషన్ల లో రాజ్యాంగ ఇచ్చిన కోటాను నిపాలని డిమాండ్ చేశారు... బూ ల భాస్కర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం , విజయ నగరం, విశాఖ జిల్లా నుండి నష్టపోయిన అభ్యర్థుల వారి వారి ర్యాంకు కార్డులతో రుజువులు ను ఆర్ జె డి కార్యాలయం లో పిర్యాదు చేసారు..



## ఆ సినిమా తప్పించుకోవడానికి చాలా ప్రయత్నించా..



'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని నాగచైతన్య చెప్పారు. వాటి నుంచి నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. 'మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. ''నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పా''

## అనుకోకుండా తీసుకున్న నిర్ణయం




గత రెండు రోజులుగా రష్మిక పేరు సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న విషయం తెలిసిందే. విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం అయిందంటూ సన్నిహిత వర్గాలు చెప్పడం, ఆమె సినిమాలు విడుదలకు సిద్ధం కావడంతో రష్మిక పేరు ట్రెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో రష్మిక పెట్టిన ఓ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. తాజాగా విడుదలైన 'థామా' సాంగ్ గురించి ఆమె వివరించారు. ఈ పాట రూపొందడం వెనక ఉన్న కథను వివరిస్తూ పోస్ట్ పెట్టారు. ఇది దర్శకనిర్మాతలు అనుకోకుండా తీసుకున్న నిర్ణయమని తెలిపారు. 'థామా' నుంచి ఇటీవల 'నువ్వు నా సొంతమా' అనే పాట విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో రష్మిక తన అందంతో, డ్యాన్స్ మూమెంట్స్‌తో ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఈ పాట వెనక ఉన్న ఆసక్తికర విషయాన్ని ఆమె వెల్లడించారు. ''మేము దాదాపు 12 రోజుల పాటు ఓ అద్భుతమైన ప్రదేశంలో షూటింగ్ చేశాం. ఆ చివరిరోజు మా దర్శకనిర్మాతలకు ఓ ఆలోచన వచ్చింది. 'ఈ ప్లేస్ ఇంత బాగుంది కదా మనం ఇక్కడ పాట ఎందుకు చేయకూడదు' అన్నారు. అందరికీ ఆ ఆలోచన నచ్చింది. ఆ లొకేషన్ నాకు కూడా నచ్చింది. దీంతో 3-4 రోజుల్లో మేం రిహార్సల్స్ చేసి పాటను షూట్ చేశాం. పాట అయ్యాక చూసి అందరం ఆశ్చర్యపోయాం. ప్లాన్ చేసిన వాటికంటే ఇది చాలా బాగా వచ్చింది. ఈ పాటలో భాగమైన వారందరికీ అభినందనలు. మీరంతా కూడా థియేటర్‌లో ఈ సాంగ్‌ను ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా'' అని చెప్పారు. ఈ పాటకు సంబంధించిన స్టిల్స్‌ను పంచుకున్నారు. ఇక 'థామా' విషయానికొస్తే.. రష్మిక, ఆయుష్మాన్ ఖురానా జంటగా నటిస్తున్న చిత్రమిది. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. కొన్ని అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రం. వినోదం ఉన్నా.. ఇందులో ప్రేమే ముఖ్య కథాంశం. అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత ఈ బ్యూటీ నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రం విడుదలకు సిద్ధమైంది. నవంబర్ 7న ఇది విడుదల కానుంది.

## హారర్ కామెడీ చిత్రంలో యామి?



ఈ మధ్యకాలంలో 'ఆర్టికల్ 370', 'ఓఎమ్‌జీ 2' లాంటి శక్తిమంతమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంది బాలీవుడ్ నాయిక యామీ గౌతమ్. త్వరలో 'హక్' అనే చిత్రంతో తెరపైకి రాబోతున్న ఆమె.. ఇప్పుడు మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రముఖ దర్శకుడు ఆనంద్ ఎల్.రాయ్ 'నయీ నవేలి' అనే సినిమాని తెరకెక్కిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కథానాయికగా యామిని ఎంపిక చేసిందట చిత్రబృందం. ''భారతీయ జానపద కథలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్న హారర్ కామెడీ చిత్రమిది. మొదట్లో ఇందులో హీరోయిన్‌గా కృతి సనన్‌ని అనుకున్నారు. కొన్ని కారణాలతో ఆమె స్థానంలో యామిని తీసుకున్నారు. సవాలుతో కూడిన ఈ పాత్రకు యామి మాత్రమే సరిగ్గా సరిపోతుందని ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం చర్చల దశలో ఉన్న ఈ సినిమా ఈ ఏడాది ఆఖర్లో సెట్స్‌పైకి వెళ్లనుంద''ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## గృహిణులమని గర్వంగా చెప్పండి



బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా వ్యవహరించే కౌన్ బనేగా కరోడ్ పతి (కేబీసీ). తాజాగా ఈ కార్యక్రమంలో అమితాబ్ మహిళను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంటిని చక్కబెట్టడం ఎంత కష్టమో పురుషులందరికీ కొవిడ్ సమయంలో అర్థమైందన్నారు.

''ఈ కార్యక్రమానికి వచ్చిన చాలామంది మహిళలను మీరు ఏం చేస్తుంటారని అడిగినప్పుడు.. 'నేను గృహిణిని' అని చిన్నగా చెబుతారు. అదేం తప్పు కాదు.. గర్వంగా, పెద్దగా చెప్పాల్సిన విషయం. ఒక ఇంటిని చక్కబెట్టే యజమానిగా గర్వపడాల్సిన విషయమది. భర్త, పిల్లలు, అందరికీ వంట చేయడం, వేళకు అన్ని పనులు చేయడం అంత తేలికైన పనికాదు. కొవిడ్ సమయంలో పురుషులు చాలామందికి ఈ విషయం అర్థమైంది. లాక్‌డౌన్ కారణంగా ఇంట్లో ఉన్న వారికి ఆ పనులు చేయడం ఎంత కష్టమో తెలిసింది'' అని బిగ్ బీ అన్నారు. అమితాబ్ మాటలకు వేదిక మొత్తం చప్పట్లతో మారుమోగింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336, EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999